
తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
మంగళవారం, నవంబర్ 4, 2025 | సంపుటి-1 సంచిక-322 పేజీలు-12
The Largest Readers Local Digital Daily



# నిరుపేద గూడుకు విద్యుత్ షాక్!

## మీటరు ఇచ్చారు.. తిరిగి లాక్కెళ్లారు

- అయిన వారికి అందలం... కానివారిపై కాఠిన్యం
- అర్ధాంతరంగా ఆగిన నిర్మాణం
- నాలుగు నెలలు గడిచాక అధికారుల అత్యుత్సాహం
- ఏఈ సొంత కారుకు ప్రభుత్వ కరెంట్
- ఉచితం పేదలకా...అధికారులకా ?



విద్యుత్ అధికారులు ఆడిందే ఆట..పాడిందే పాటగా సాగుతోంది...ఇటీవలిగా అక్రమాస్థులు కలిగి ఉండడమే కాకుండా ఏసీబీ అధికారులకు పట్టుబడుతూ విద్యుత్ పరువు బజారున పడేస్తున్నారు. నిరుపేదలకు ఒక న్యాయం, పలుకుబడి ఉన్న వారికి మరో న్యాయం చేసేలా తూప్రాన్ విద్యుత్ అధికారుల ప్రవర్తిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వానికి సంబంధించి విద్యుత్ స్తంభాలను అత్యవసర సమయంలో వినియోగించాల్సి ఉండగా మామూళ్ళ మత్తులో పలుకుబడి ఉన్నవారి సేవలో తరిస్తున్నారు. ఇళ్లు లేని నిరుపేదల కోసం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లలో కరెంట్ వెలుగులు వెలగాలంటే వేలాది రూపాయలు అధికారులకు ముట్టజెప్పాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. మీటరుకు సంబంధించిన డీడీ కట్టి మీటరు మంజూరైన తర్వాత కూడా వారి నుండి డబ్బులు వసూలు చేయాలన్న ఉద్దేశ్యంతో విద్యుత్ స్తంభాలకు, వైర్లకు అంచనాలు తయారు చేస్తూ వేలాది రూపాయలు కట్టాలని, లేనిపక్షంలో ఇంటి మీటరును తీసుకెళ్ళిన ఘటన తూప్రాన్ పట్టణంలో జరిగింది. విద్యుత్ శాఖ తూప్రాన్ ఏఈ వేంకటేశ్వర్లు ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

- తూప్రాన్, (సిరిన్యూస్)

3



# రైతుల సంక్షేమమే లక్ష్యం


- రైతులకు లబ్ధి చేకూరేలా ధాన్యం కొనుగోలు జరపాలి
- జిల్లా లో నేటికి 26,391 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు
- మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్

2

# చేప పిల్లల పంపిణీ పారదర్శకంగా నిర్వహించాలి

- నవంబర్ 20 నాటికి లక్ష్యం మేరకు చేప పిల్లలు విడుదల చేయాలి
- రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకాటి శ్రీహరి

2



## ప్రజావాణి ద్వారా సమస్యల పరిష్కారం

- మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు

2

## కూతురు ప్రేమ వివాహం.. అబ్బాయి ఇంటికి నిప్పు

6

## కానిస్టేబుల్ ఆత్మహత్య

- రివాల్వర్‌తో కాల్చుకొని సూసైడ్
- సంగారెడ్డిలో ఘటన
- ఆర్థిక ఇబ్బందులే కారణమా?

6

### కొల్లూరు టు బీహెచ్‌కే కాలనిని
# రాష్ట్రానికే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం

- విద్య, వైద్యానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- రాష్ట్ర ప్రభుత్వం విద్యా వైద్య సౌకర్యాల కల్పనకు మొదటి ప్రాధాన్యత
- సంక్రాంతి నాటికి అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను ప్రారంభం
- మంత్రి దామోదర్ రాజనర్సింహా
- తొందరపడి 2 బిహెచ్కె ఇల్లు లబ్ధిదారులు అమ్ముకోవద్దు
- గృహ నిర్మాణ శాఖ ఎండి గౌతమ్
- కొల్లూరు టు బిహెచ్కె కాలనీ అభివృద్ధికి పటిష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాం
- జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

4



సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 3 (సిరి న్యూస్): కొల్లూరు కాలనీ ని తెలంగాణ రాష్ట్రంలోని ఆదర్శవంతమైన కాలనీగా రూపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అధ్యక్షతన కొల్లూరు టు బిహెచ్కె కాలనీలో వి ఎస్ టి కంపెనీ సి ఎస్ ఆర్ నిధులు రూ.8 కోట్లతో నిర్మించనున్న 60 గదుల పాఠశాల, డైనింగ్ హాల్, అంగన్వాడి కేంద్రం నిర్మాణం పనులకు రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, గృహ నిర్మాణ సంస్థ ఎండి గౌతమ్ ముఖ్య అతిథులుగా హాజరై శంకుస్థాపన చేశారు.

# చేప పిల్లల పంపిణీ పారదర్శకంగా నిర్వహించాలి




- నవంబర్ 20 నాటికి లక్ష్యం మేరకు చేప పిల్లలు విడుదల చేయాలి
- రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకాటి శ్రీహరి

**మెదక్, నవంబర్ 3(సిరిన్యూస్) :** చేప పిల్లలు చెరువులకు చేరేలా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి వాకాటి శ్రీహరి సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం హైదరాబాద్ నుంచి మత్స్య శాఖపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశానికి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా మత్స్య శాఖ అధికారి మల్లేష్ పాల్గొన్నారు. చేపల పంపిణీ టెండర్ల ఫైనల్ చేయడం,చేపల పంపిణీ పర్యవేక్షణ ఇతర శాఖల అధికారుల నియామకం, యాక్షన్ ప్లాన్ తయారీ తదితర అంశాల పై రివ్యూ నిర్వహించిన మంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి మాట్లాడుతూ 122 కోట్ల 22 లక్షల ఖర్చు చేసి 83 కోట్ల చేప పిల్లలను ,10 కోట్ల రొయ్య పిల్లలను 26 వేల 357 నీటి వనరులలో పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి తెలిపారు. చేపలు పంపిణీ కార్యక్రమం ఇప్పటికే ఆలస్యమైందని, నవంబర్ 20 నాటికి నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు నీటి వనరులలో చేప, రొయ్య పిల్లల విడుదల పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. చేపల పంపిణీ కార్యక్రమం అమలులో చాలా జిల్లాలు వెనుకబడి ఉన్నాయని, కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి నీటి వనరుల్లో చేప పిల్లల విడుదల కార్యక్రమం వేగవంతంగా పూర్తి చేయాలని, ప్రస్తుత సమయంలో నీటి వనరులలో చేపలు విడుదల చేస్తేనే మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. టీమత్స్య యాప్ లో చేప పిల్లల వివరాలు సరఫరాదారుల వివరాలు రవాణా చేసే వాహనం సంపూర్ణ వివరాలను మత్స్య శాఖ అధికారి పకడ్బందీగా నమోదు చేయాలని అన్నారు. చేప పిల్లల పంపిణీ కార్యక్రమం పూర్తి స్థాయిలో పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి నీటి వనరుల దగ్గర ఎన్ని చేప పిల్లలు విడుదల చేస్తున్నామో వివరాలు తెలిసేలా బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. చేప పిల్లల కార్యక్రమం ఆలస్యం అవుతున్న కొద్దీ మత్స్యకారులు ఇబ్బందులకు గురవుతారని, ఆ అంశాన్ని అధికారులు దృష్టిలో ఉంచుకోవాలని మంత్రి సూచించారు. చేపల పంపిణీ కార్యక్రమాన్ని మత్స్య శాఖ అధికారులతో పాటు నీటి పారుదల శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, ఎంపీడీవో, జిల్లా పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పర్యవేక్షించాలని మంత్రి తెలిపారు. జిల్లాలోని ప్రతి రిజర్వాయర్ కు నీటిపారుదల అధికారి, పంచాయతీ అధికారి, చెరువులకు ఎంపీడీవో మండల వ్యవసాయ అధికారి, కుంటలకు పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించాలని అన్నారు. రాబోయే 18 రోజుల పాటు చాలా కీలకంగా ఉంటుందని అన్నారు. గతంలో ఉన్న అభియోగాలను పూర్తిగా తొలగించేలా పారదర్శకంగా ఈ కార్యక్రమం జిల్లాలో నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. చేపల పంపిణీ కార్యక్రమానికి రాజకీయాలకతీతంగా ప్రోటోకాల్ ప్రకారం ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని అన్నారు. చేపల విడుదల సమాచారం సంబంధిత మత్స్యకార సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులకు అందించాలని,చేపల ఉత్పత్తి పెంచడంతో పాటు వాటి విక్రయానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ స్థలాలలో చేపల స్టాల్స్, ఫిష్ మార్కెట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో అతి భారీ వర్షాల వల్ల చెరువులు కుంటలు పొంగిపొర్లుతు ఉండడంతో పంపిణీ కార్యక్రమం ఆలస్యం కావడం జరిగింది అని అతి కొద్ది రోజుల్లోనే నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా చేప పిల్లల పంపిణీ చేస్తామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజావాణి ద్వారా సమస్యల పరిష్కారం

- ప్రజావాణిలో 13ఫిర్యాదులు స్వీకరణ
- జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు

**మెదక్ నవంబర్ 3(సిరిన్యూస్) :** మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు,ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను నేరుగా స్వీకరించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎస్పీకి తెలియజేశారు. మొత్తం13 ఫిర్యాదులను స్వీకరించి, వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేశారు. కొన్నింటిపై వెంటనే స్పందిస్తూ, సంబంధిత పోలీస్ స్టేషన్ల సిఐలు, ఎస్ఐలతో నేరుగా మాట్లాడి సమస్యల పరిష్కారానికి సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి పైరవీలు లేకుండా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా నేరుగా పోలీస్ అధికారులను సంప్రదించాలి. చట్టబద్ధ మార్గంలోనే ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుంది. ప్రజల భద్రత, శాంతి కాపాడటం మరియు వారితో మరింత దగ్గరగా ఉండటం ప్రధాన లక్ష్యం అని అన్నారు. అలాగే ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, సంబంధిత అధికారుల సహకారంతో వేగవంతంగా పరిష్కరిస్తున్నామని ఎస్పీ గారు తెలిపారు.



# క్షేత్రస్థాయిలో ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ నవంబర్ 3(సిరిన్యూస్) :** ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి దరఖాస్తులను తక్షణమే, క్షేత్రస్థాయి లో పరిశీలించి, వెంటనే పరిష్కరించలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.స్థానిక కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి 77 దరఖాస్తులను తీసుకోవడం జరిగింది.అందులో భూభారతి 36, ఇందిరమ్మ ఇండ్లు 7, పెన్షన్లు 7, ఇతర 27 దరఖాస్తులను ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ రాహుల రాజ్ స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో అధికారులు బాధ్యత తీసుకుని ఫిర్యాదులపై చర్యలు తీసుకోవాలని, పెండింగ్ లో పెట్టకుండా ప్రతీ దరఖాస్తుకు సరైన సమాధానం ఇవ్వాలని సూచించారు. వేర్వేరు ప్రాంతాల్లో ప్రజల సమస్యలు, భూ, పింఛన్ల, విద్య, వైద్యం వంటివి సమగ్రమైన పరిష్కారం కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. సమస్యలు పరిష్కరించలేనప్పుడు కారణాలు, నియమాలు



వివరాలతో అర్జీదారులకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, డిఆర్ఓ భుజంగరావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే లక్ష్యం

- రైతులకు లబ్ధి చేకూరేలా ధాన్యం కొనుగోలు జరపాలి
- జిల్లా లో నేటికి 26,391 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్, సిరి న్యూస్ :** రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి వరి ధాన్యం కొనుగోలు చేస్తుందని, అధికారులు రైతులకు లబ్ధి చేకూరేలా నిబంధనల ప్రకారం కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. సోమవారం కౌడిపల్లి మండల కేంద్రంలో నాగ్ సాన్ పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసి ,రైతులకు మద్దతు ధర చెల్లించి ,రైతుల వద్ద నుండి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. నేటికి 26,391 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ పూర్తయిందన్నారు వర్షాల నేపథ్యంలో కొనుగోలు ప్రక్రియకు ఎలాంటి అవాంతరాలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్ కవర్లు, ప్యాడి క్లీనర్లు, తేమ యంత్రాలు వంటి అవసరమైన సదుపాయాలు సమృద్ధిగా ఉండేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కృష్ణ , అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# నిరుపేద గూడుకు విద్యుత్ షాక్!

## మీటరు ఇచ్చారు.. తిరిగి లాక్కెళ్లారు

- అయిన వారికి అందలం... కానివారిపై కాఠిన్యం
- అర్ధాంతరంగా ఆగిన నిర్మాణం
- నాలుగు నెలలు గడిచాక అధికారుల అత్యుత్సాహం
- ఏఈ సొంత కారుకు ప్రభుత్వ కరెంట్
- ఉచితం పేదలకా...అధికారులకా ?

**విద్యుత్ అధికారులు ఆడిందే ఆట..పాడిందే పాటగా సాగుతోంది...ఇటీవలిగా అక్రమాస్థులు కలిగి ఉండడమే కాకుండా ఏసీబీ అధికారులకు పట్టుబడుతూ విద్యుత్ పరువును బజారున పడేస్తున్నారు. నిరుపేదలకు ఒక న్యాయం, పలుకుబడి ఉన్న వారికి మరో న్యాయం చేసేలా తూప్రాన్ విద్యుత్ అధికారుల ప్రవర్తిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వానికి సంబంధించి విద్యుత్ స్తంభాలను అత్యవసర సమయంలో వినియోగించాల్సి ఉండగా మామూళ్ళ మత్తులో పలుకుబడి ఉన్నవారి సేవలో తరిస్తున్నారు. ఇళ్లు లేని నిరుపేదల కోసం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లలో కరెంట్ వెలుగులు వెలగాలంటే వేలాది రూపాయలు అధికారులకు ముట్టజెప్పాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. మీటరుకు సంబంధించిన డీడీ కట్టి మీటరు మంజూరైన తర్వాత కూడా వారి నుండి డబ్బులు వసూలు చేయాలన్న ఉద్దేశ్యంతో విద్యుత్ స్తంభాలకు, వైర్లకు అంచనాలు తయారు చేస్తూ వేలాది రూపాయలు కట్టాలని, లేనిపక్షంలో ఇంటి మీటరును తీసుకెళ్ళిన ఘటన తూప్రాన్ పట్టణంలో జరిగింది. విద్యుత్ శాఖ తూప్రాన్ ఏఈ వేంకటేశ్వర్లు ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.**





**తూప్రాన్, నవంబర్ 3(సిరిన్యూస్):** తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పక్కన ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన నిరుపేద ఏర్వ అశోక్ కుమార్ విద్యుత్ మీటర్ కు కావలసిన డీడీ చెల్లించాడు. పది రోజుల తర్వాత విద్యుత్ అధికారులు కరెంటు మీటర్ అమర్చారు. ఇంటి పని నడుస్తుండగా నాలుగు నెలల తరువాత రూ.46,600 చలాన్ కట్టాలని బిగించిన మీటర్ ను తీసుకెళ్ళారు. ఈ విషయమై తూప్రాన్ ఏఈ వెంకటేశ్వర్లు చలాన్ కట్టేవరకు మీటరు ఇచ్చేది లేదని హుకుం జారీ చేసినట్లు బాధితుడు వాపోయాడు. అయితే అసలు విషయం ఏమిటంటే అశోక్‌కుమార్‌కు మీటరు మంజూరై విద్యుత్ సరఫరా కూడా చేశారు. తన ఇంటికి సమీపంలో విద్యుత్ స్తంభం ఉండడంతో కేవలం సర్వీసు వైరు తెచ్చుకుంటే విద్యుత్ కనెక్షన్ ఇచ్చి సరఫరా చేస్తామని చెప్పడంతో అలాగే చేశారు. నాలుగు నెలలుగా విద్యుత్ సరఫరా కొనసాగింది. అకస్మాత్తుగా విద్యుత్ స్తంభం, వైర్ల ఏర్పాటుకు రూ.46,600 చెల్లించాలని ఎలాంటి నోటీసు ఇవ్వకుండా మీటర్‌ను లాక్కెళ్ళిపోయారు. నాలుగు నెలలుగా ఆ ఇంటికి ఏ విధంగా విద్యుత్ సరఫరా చేశారో ట్రాన్స్‌కో ఏఈతో పాటు ఉన్నతాధికారులు సమాధానం చెప్పాల్సి ఉంది. దీంతో బాధితుడు అశోక్ ఇంటి నిర్మాణం మధ్యంతరంగా ఆగిపోయింది. నిజంగా విద్యుత్ స్తంభం లేకపోతే అందుకు డబ్బులు చెల్లించాల్సి ఉంటుంది. కానీ నాలుగు నెలలు విద్యుత్ సరఫరా సాగినాక అధికారులకు విద్యుత్ స్తంభం గురించి గుర్తొచ్చిందంటే వారి పనితీరుకు నిదర్శనంగా నిలుస్తోంది.

### ఏఈ కారుకు ఫ్రీ కరెంట్...

తూప్రాన్ ఏఈ వేంకటేశ్వర్లు వాడుతున్న ఎలక్ట్రిక్ కారుకు ఫ్రీ కరెంట్‌ను వాడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. తూప్రాన్ కార్యాలయానికి తన ఇంటి నుండి రావడం, సబ్‌స్టేషన్ పరిధిలో పలు గ్రామాల్లో తిరిగినందుకు తన ఎలక్ట్రిక్ కారుకు విద్యుత్‌ను కార్యాలయంలోనే చార్జింగ్ పెట్టుకుంటున్నారు. ఓవైపు విద్యుత్ వినియోగదారుల సదస్సు నడుస్తుండగా...ఉన్నతాధికారులు అక్కడే ఉండగా ఏఈ వేంకటేశ్వర్లు దర్జాగా కారుకు చార్జింగ్ పెట్టుకోవడం గమనార్హం. తమ సొంత వాహనాలకు ప్రభుత్వానికి సంబంధించిన విద్యుత్‌ను ఎలా వాడతారని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇందుకు వచ్చే బిల్లును ఎవరి ఖాతాలో వేస్తున్నారో ఉన్నతాధికారులే చెప్పాలి. సాదారణంగా ఎలక్ట్రిక్ కార్లు వంద కిలోమీటర్ల వరకు తిరిగితే చార్జింగ్ పెట్టడం వల్ల ప్రతి నెలా రూ.5 నుంచి రూ.6 వేల వరకు బిల్లులు కరెంట్ బిల్లులు చెల్లిస్తున్నట్లు పలువురు ఎలక్ట్రిక్ వాహనదారులు చెబుతున్నారు. ఈ లెక్కన ఏఈ ప్రతిరోజు ఉచితంగా విద్యుత్‌ను వాడుకుంటున్నా అధికారులు మాత్రం స్పందించడం లేదు.

### అదనంగా డబ్బులు తీసుకోవడం లేదు వేంకటేశ్వర్లు, ట్రాన్స్‌కో ఏఈ, తూప్రాన్

తూప్రాన్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి మీటర్లు మంజూరు చేస్తున్నాం. అశోకకుమారకు సంబంధించి మీటరు మంజూరు చేసింది వాస్తవమే. అయితే విద్యుత్ స్తంభానికి, సర్వీసు వైర్ల కోసం రూ.46వేల వరకు అంచనా వేశాం. ఆ డబ్బులు చెల్లించాలని కోరాం. ఉచితంగా విద్యుత్ స్తంభాలు ఇచ్చే అవకాశం లేనందునే ఎస్టిమేషన్ వేసి ఇచ్చాం. తన కార్యాలయంలో కారుకు చార్జింగ్ పెట్టుకుంటున్నా అందుకు సంబంధించిన బిల్లులు కడుతున్నాం. తమకు ఎలక్ట్రిక్ కార్లను వాడాలని ప్రభుత్వమే చెబుతుందని, చార్జింగ్ అయిపోతేనే పెడుతున్నాం.



# కొల్లూరు టు బీహెచ్‌కే కాలనిని రాష్ట్రానికే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం



- విద్య, వైద్యానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- రాష్ట్ర ప్రభుత్వం విద్యా వైద్య సౌకర్యాల కల్పనకు మొదటి ప్రాధాన్యత
- సంక్రాంతి నాటికి అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను ప్రారంభం
- మంత్రి దామోదర్ రాజనర్సింహ
- తొందరపడి 2 బిహెచ్కె ఇల్లు లబ్ధిదారులు అమ్ముకోవద్దు
- గృహ నిర్మాణ శాఖ ఎండి గౌతమ్
- కొల్లూరు టు బిహెచ్కె కాలనీ అభివృద్ధికి పటిష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాం
- జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 3 (సిరి న్యూస్) :** కొల్లూరు కాలనీ ని తెలంగాణ రాష్ట్రంలోని ఆదర్శవంతమైన కాలనీగా రూపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అధ్యక్షతన కొల్లూరు టు బిహెచ్కె కాలనీలో వి ఎస్ టి కంపెనీ సి ఎస్ ఆర్ నిధులు రూ.8 కోట్లతో నిర్మించనున్న 60 గదుల పాఠశాల, డైనింగ్ హాల్, అంగన్వాడి కేంద్రం నిర్మాణం పనులకు రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, గృహ నిర్మాణ సంస్థ ఎండి గౌతమ్ ముఖ్య అతిథులుగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భముగా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ, సమాచార పౌరసంబందాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కొల్లూరు టు బి ఎస్ కే కాలనీ భవిష్యత్తులో ఎంతగానో అభివృద్ధి చెందే అవకాశం ఉందని అన్నారు. సుమారు 15 వేల కుటుంబాలకు చెందిన లక్ష మంది ప్రజలు టు బిహెచ్కె కాలనీలో నివాస ఉండేందుకు విలుగా కాలనీలో అన్ని రకాల సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తున్నది అన్నారు. కాలనీలో ప్రహరీ గోడ నిర్మాణం క్రీడా మైదానం ఏర్పాటు కు త్వరలో చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. కాలనీ నుండి నాంపల్లి చార్మినార్ హైదరాబాద్ వైపు బస్సులు సౌకర్యం లేదని కాలనీవాసులు తెలపడంతో నాలుగు రోజుల్లో బస్సు సౌకర్యం కల్పించనున్నట్లు మంత్రి హామీ ఇచ్చారు. కాలనీలో రూ 8 కోట్ల సిఎస్ఆర్ నిధులతో పాఠశాల భవన నిర్మాణానికి వి ఎస్ టి కంపెనీ ముందుకు రావడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈనెల 10 నుంచి సన్నబియ్యం అందేలా చర్యలు చేపట్టాలని, పోలీస్ ఔట్ పోస్టును ఏర్పాటు చేస్తామని దీనికోసం తమ హౌసింగ్ శాఖకు చెందిన భవనాన్ని పోలీసు శాఖకు ఇస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులను మంత్రి అభినందించారు. వారం రోజులలో కాలనీలో పోలీసు పోస్టు ఏర్పాటు అయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు పని చేయని సీసీ కెమెరాలు వెంటనే మనుమతులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. అనంతరం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం కోసం పని చేస్తున్నదని అన్నారు. ప్రత్యేక కమ్యూనిటీలకు చెందిన కుటుంబాల చెందిన సుమారు లక్ష మంది ప్రజలు కాలనీలో నివాసం ఉంటున్నారని కాలనీలో నివాసం ఉండే వారికి విద్య వైద్య పరంగా అన్ని రకాల సేవలు అందేలా చర్యలు తీసుకోనున్నట్లు మంత్రి హామీ ఇచ్చారు. మీ ఇంటి ముంగిట్లోనే డాక్టర్లు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారు. సంక్రాతి కి కాలనీలో ఆరు పడకగదుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి హామీ ఇచ్చారు.





## తొందరపడి లబ్ధిదారులు ఇల్లు అమ్ముకోవద్దు –గృహ నిర్మాణ శాఖ ఎండి గౌతమ్

టు బి ఎస్ కే కాలనీలో ఇల్లు మంజూరు అయిన లబ్ధిదారులు తొందరపడి తమ ఇండ్లను అమ్ముకోవద్దనీ తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఎండి గౌతమ్ అన్నారు. తొందరపడి లబ్ధిదారులు తక్కువ ధరకు తమ ఇండ్లను అమ్ముకుంటే భవిష్యత్తులో ఈ కాలనీ అభివృద్ధి చెందుతుందన్నారు. కాలనీలో ప్రభుత్వపరంగా అన్ని రకాల సౌకర్యాలు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని కోట్ల రూపాయలైనా ఖర్చు చేయడానికి వెనుకడుగు వేయడం లేదన్నారు. కాలనీలో మౌలిక వసతుల కల్పనతో పాటు కాలనీ నుండి హైదరాబాదులోని అన్ని ప్రాంతాలకు ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సు సర్వీస్ లు నడపడానికి అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు గృహ నిర్మాణ శాఖ ఎమ్ డి తెలిపారు. ఈ కాలనీలో లబ్ధిదారులకు ప్రభుత్వం కేటాయించిన ఇల్లు బహిరంగ మార్కెట్లో 40 లక్షల పెట్టిన దొరకదని ఈ సందర్భంగా గృహ నిర్మాణశాఖ ఎండి తెలిపారు.

## కాలనీ అభివృదికి ప్రతిష ప్రణాళికతో ముందుకు వెళున్నాం –జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

కొల్లూరు టు బి ఎస్ కే కాలనీ పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందడానికి పటిష్ట ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు రాష్ట్ర మంత్రులు సహకారంతో కాలనీ అభివృద్ధికి అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో కొల్లూరు టు బి ఎస్ కే కాలనీ రూపురేఖలే మారిపోతాయన్నారు. కార్పొరేట్ కంపెనీలు అందించే సిఎస్ఆర్ నిధులు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక నిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రుల సహకారంతో కాలనీలో ఆయా శాఖల పరంగా చేపట్టాల్సిన అన్ని రకాల అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు కాలనీలో ఏర్పాటు అయ్యేలా చర్యలు తీసుకున్న కలెక్టర్ తెలిపారు విద్యా వైద్య సౌకర్యాల మెరుగులో భాగంగా 60 గదులతో ఉన్నత పాఠశాల నిర్మాణం పనులు 28 కోట్లతో ప్రారంభించడంతో రూ. 8 కోట్లతో ప్రారంభించడంతో పాటు, డైనింగ్ హాల్ ఏర్పాటు, కాలనీలో అంగన్వాడీ కేంద్రాల ఏర్పాటు, 24 గంటల పాటు సీసీ కెమెరాలు నియంత్రణ నీడలో కాలనీ ఉండేలా చర్యలు, రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని అన్ని ప్రాంతాలకు సులువుగా వెళ్లి వచ్చేందుకు విలువ బస్సు సర్వీసులను నడిపేలా చర్యలు తీసుకోవడం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు పోలీస్ అవుట్ పోస్ట్ లాంటి అన్ని వసతులు టు బిహెచ్కె కాలనీలో ఏర్పాటు అయ్యేలా ప్రతిష్ట ప్రణాళికతో కాలనీ అభివృద్ధికి చర్యలు తీసుకున్నారు కలెక్టర్ తెలిపారు. అంతకు ముందు తెల్లాపూర్ టు బి హెచ్ కే కాలనీ లో నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర్ రాజనర్సింహ, కలెక్టర్ పి.ప్రావీణ్యలతో కలిసి పరిశీలించారు. ఈకార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు, సంబంధిత శాఖ అధికారులు, ప్రజలు,తదితరులు పాల్గొన్నారు .



# కూతురు ప్రేమ వివాహం..
# అబ్బాయి ఇంటికి నిప్పు



**ఝరాసంగం నవంబర్ 3 (సిరి న్యూస్) :** పెంచి పోషించిన కూతురు ప్రేమ వివాహం చేసుకోవడంతో జీర్ణించుకోలేని తండ్రి,కొడుకులు అబ్బాయి ఇంటికి నిప్పుపెట్టిన ఘటన ఝరాసంగం మండల పరిధిలోని కక్కర్‌వాడ గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు స్థానిక ఎస్ఐ పాటీల్ క్రాంతికుమార్ కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన గొల్ల విఠల్ కూతురు అదే గ్రామానికి చెందిన బోయిని నాగేష్‌ను ప్రేమ వివాహం చేసుకుంది. ఇది నచ్చని విఠల్ తన కుమారుడు గొల్ల పాండుతో కలిసి అబ్బాయితో పాటు ఆయన తండ్రి బోయిని రాములుపై భౌతిక దాడి చేసి ఇంటికి నిప్పు పెట్టారు. స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి ఫోన్ చేయగా వారు వచ్చి మంటలు ఆర్పారు. బోయిని నాగేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.







# కానిస్టేబుల్ ఆత్మహత్య

- రివాల్వర్‌తో కాల్చుకొని సూసైడ్
- సంగారెడ్డిలో ఘటన
- ఆర్థిక ఇబ్బందులే కారణమా?

**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 3 (సిరి న్యూస్):** సంగారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించే కొటారి సందీప్ కుమార్ (26) అనే పోలీస్ కానిస్టేబుల్ సంగారెడ్డిలోని మహబూబ్ సాగర్ చెరువు కట్టపై సాయంత్రం రివాల్వర్ తో కాల్చుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గత సంవత్సరం నవంబర్ లో నిర్వహించిన కానిస్టేబుల్ పరీక్షలో పాసై సంగారెడ్డి పట్టణంలో తాజాగా విధులు నిర్వహిస్తున్నారు. తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఇతర నష్టాల వల్ల ఆత్మహత్యకు పాల్పడినట్లు ప్రాథమికంగా తెలియవస్తుంది. మృతుడు తన తల్లి సోదరితో కలిసి సంగారెడ్డిలో నివాసం ఉంటున్నాడు. కానిస్టేబుల్ సందీప్ కుమార్ స్వస్థలం సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన కోహిర్ గ్రామం, కానిస్టేబుల్ ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది, సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# అకాల వర్షాలతో రైతులకు ఇబ్బందులు

- ధాన్యం తేమ శాతం 17 మాత్రమే ఉండాలి
- సిద్దిపేట కలెక్టర్ హైమావతి




**సిద్దిపేట నవంబర్ 03 (సిరి న్యూస్) :** సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం జిల్లా కలెక్టర్ కె. హైమావతి జిల్లాలోని మిల్లర్లతో సమావేశం నిర్వహించి ఖరీఫ్ కాలం వరిధన్యం కొనుగోలు పై సమీక్షించారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఖరీఫ్ కాలం వరి ధాన్యం కొనుగోలు జిల్లా వ్యాప్తంగా ప్రారంభమైంద ని కొనుగోలు ప్రారంభంలోనే అకాల వర్షాలతో ఇబ్బందు లు ఏర్పడుతున్నాయని అన్నారు. ప్రత్యేక పరిస్థితుల్లో హుస్నాబాద్ నుండి జిల్లాలోని అన్ని రైస్ మిల్లులకు తడిచిన ధాన్యాన్ని పంపించడం జరిగింద ని సహకరించిన మిల్లర్లకు ధన్యవాదాలు తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి 17 శాతం మాత్రమే తేమశాతం ఉన్న వరిధాన్యాన్ని రైస్ మిల్లులకు పంపించడం జరుగుతుందని ఎలాంటి ఆలస్యం చేయకుండా ధాన్యంను దించుకోవాలని, హమాలీల సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే అన్ని రైస్ మిల్లులు వెంటనే బ్యాంకు గ్యారంటీ ఇచ్చి పౌరసరఫరాల శాఖతో అగ్రిమెంట్ చేసుకోవాలని అన్నారు. పెండింగ్లో ఉన్న సీఎంఆర్ ఈనెల 11వ తేదీలోగా కంప్లీట్ చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్, డిఎం సివిల్ సప్లై ప్రవీణ్, జిల్లా పౌర సరఫరాల అధికారి తనూజా, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ భవ్య, మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారిణీ సిద్దిపేట జిల్లా గారిచే జారీ చేయనైనది.

# రోడు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

- మెదక్ జిల్లా మాసాయిపేట జాతీయ రహదారిపై ఘటన

**చేగుంట, నవంబర్ 3 సిరి న్యూస్ :** మెదక్ జిల్లా తూప్రాన్ నుండి చేగుంటకు వెళ్లే జాతీయ రహదారి మాసాయిపేట సమీపంలో సోమవారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందాడు. వ్యక్తి పైనుండి భారీ వాహనాలు వెళ్లడంతో శరీరం మొత్తం ఛిద్రమైంది. విషయం తెలుసుకున్న చేగుంట పోలీసులు ఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. శరీరం గుర్తు పట్టకుండా ఉన్నందున ఎవరని తెలియడం లేదు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.




# మత్స్యకారుల సంక్షేమమే ధ్యేయం

**సిద్దిపేట నవంబర్ 03 (సిరి న్యూస్) :** రాష్ట్రంలో మత్స్యకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమ, క్రీడా యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మత్స్యశాఖ అధికారులు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యలలో భాగంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలిపారు. ఇందు కొరకు 122.22 కోట్ల రూపాయలను కేటాయించి 83.86 కోట్ల చేప పిల్లలను 26 వేల 357 నీటి వనరులలో వదిలేందుకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో రూట్ మ్యాప్ రూపొందించుకుని ఆ ప్రకారంగా చేప పిల్లలను పంపిణీ చేయాలని, ఎలాంటి అభియోగాలకు ఆస్కారం లేకుండా పారదర్శకంగా ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. టి మత్స్య యాప్ లో ప్రతి రోజు వివరాలను నవీకరించాలని, ఈ నెల 20వ తేదీలోగా ప్రక్రియ పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. 7 లక్షల టన్నుల చేపల ఉత్పత్తి లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని, పార్టీలకు అతీతంగా ప్రజా ప్రతినిధులను ఆహ్వానించి వారి సమక్షంలో చేప పిల్లల పంపిణీ ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. జిల్లాలలో చేపల రిటైల్ మార్కెట్ కు అనువైన స్థలాలను గుర్తించి ఏర్పాటు చేసే విధంగా మత్స్యకారులను ప్రోత్సహించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ కె. హైమావతి మరియు మత్స్యక శాఖ అధికారులు పాల్గొన్నారు.

# బీరంగూడ గుట్టపైన అయ్యప్ప దేవాలయానికి శంకుస్థాపన



- **ఆలయ నిర్మాణానికి తన పూర్తి సహకారం ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి**

**అమీన్ పూర్, నవంబర్ 3 (సిరిన్యూస్)** :అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం గుట్టపై కోటి 35 లక్షల రూపాయల అంచనా వ్యయంతో అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మాణానికి వేద పండితుల మంత్రోచ్చరణాల మధ్య ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి భూమి పూజ కార్యక్రమం ఘనంగ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ ప్రజల్లో భక్తి భావం పెంపొందించడంలో కొత్త దేవాలయాల నిర్మాణం ఎంతో మేలుచేస్తుందని, అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మాణానికి నా సంపూర్ణ సహకారం అందిస్తానని నియోజకవర్గంలో ఇప్పటివరకు 200కి పైగా దేవాలయాలు సొంత నిధులతో నిర్మించామని తెలిపారు.ఆలయ నిర్మాణానికి అయ్యప్ప భక్తులు విరివిగా విరాళాలు అందించాలని ఆయన కోరారు.మాజీ కౌన్సిలర్ మరియు అయ్యప్ప భక్తుడు కొల్లూరు మల్లేష్ మాట్లాడుతూ ఒక సంవత్సరం వ్యవధిలో ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేసి, శబరిమలై వెళ్లలేని అయ్యప్ప స్వాములకు ఇక్కడే మాల ధారణ మాల విరమణ చేసుకుని వెసులుబాటును కల్పించి అయ్యప్ప భక్తులకు అందుబాటులో ఉంచుతామని తెలిపారు ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు," అని తెలిపారు.ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, గూడెం మధుసూదన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, సీఐ నరేష్, అయ్యప్ప భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఐఐటీ హైదరాబాద్ నెపుణ్యాభివృద్ధి కేంద్రం ప్రారంభం



**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 3 (సిరి న్యూస్)** : ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాద్ (ఐఐటీహెచ్)లోని గ్రామీణాభివృద్ధి కేంద్రం ఆధ్వర్యంలో, గ్రామీణ పట్టణ ప్రాంతాల యువతకు ఉపాధి పొందేందుకు అవసరమైన సాంకేతిక, వ్యాపార నెపుణ్యాలను అందించడమే లక్ష్యంగా నెపుణ్యాభివృద్ధి కేంద్రం ప్రారంభించబడింది. ఈ కేంద్రం ద్వారా పాఠశాల పిల్లలు, డిగ్రీ విద్యార్థులు, యువతకు ప్రాయోగిక, పరిశ్రమఆధారిత శిక్షణ అందించబడుతుంది. ఈ కేంద్రం సాఫ్ట్, టెక్నికల్ నెపుణ్యాల అభివృద్ధికి సమగ్ర వేదికగా పనిచేస్తుంది. విద్యార్థులలో ఆత్మవిశ్వాసం, కమ్యూనికేషన్ నెపుణ్యాలు పెంపొందించడమే కాకుండా, ఆవిష్కరణ ఆధారిత శిక్షణ ద్వారా గ్రామీణ భారతదేశంలో సమగ్ర అభివృద్ధిని ప్రోత్సహించడమే దీని ఉద్దేశ్యం. ఈ కార్యక్రమం నెక్స్ట్ భారత్ స్కిల్లింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పడింది. ఇది ఐఐటీ హైదరాబాద్ గ్రామీణాభివృద్ధి కేంద్రం, నెక్స్ట్ భారత్ వెంచర్స్, సుజుకీ మోటార్ కార్పొరేషన్ యొక్క ఒక కార్యక్రమం, దేశ్‌పాండే ఫౌండేషన్‌ల సంయుక్త ప్రయత్నం. ఈ సందర్భంగా ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొ.బి.ఎస్.మూర్తి మాట్లాడుతూ 2020లో గ్రామీణాభివృద్ధి కేంద్రాన్ని స్థాపించినప్పుడు మా లక్ష్యం సాంకేతికత ద్వారా గ్రామీణాభివృద్ధిని సాధించడం. ఈ కొత్త నెపుణ్యాభివృద్ధి కేంద్రం ఆ దిశలో మరో ముందడుగు. ఇది భారత యువతను విద్య, ఆవిష్కరణ, మరియు వాస్తవ ప్రపంచ నెపుణ్యాల ద్వారా సాధికారం చేస్తుంది. డాక్టర్ సతీష్ రేగొండ, ఆర్డిసి చైర్మన్, మాట్లాడుతూ ఈ కొత్త కేంద్రం ఆర్డిసి యొక్క మూడు ముఖ్య రంగాలు, విద్య, పర్యావరణం, వ్యాపారోత్పత్తిలో జరుగుతున్న కార్యక్రమాలను మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు.

# 15న స్పెషల్ లోక్ అదాలత్




**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 3 (సిరి న్యూస్)** : రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సౌజన్యంతో సంగారెడ్డి కోర్ట్ నందు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి.భవాని చంద్ర సోమవారం న్యాయవాదులతో ఈ నెల 15 వ తేది న స్పెషల్ లోక్ అదాలత్ సందర్భంగా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం నందు న్యాయమూర్తి మాట్లాడుతు, రాజీ చేయదగ్గ పోలీస్ కేసులు, భార్యాభర్తల చిన్నచిన్న వివాదాలు, ఎక్సైజ్ కేసులు, బ్యాంక్ కేసులు తదితర కేసులు రాజీ చేయదగ్గ కేసులలో ఇరువర్గాలు లోక్ అదాలత్ ద్వారా రాజీ కుదుర్చుకోవచ్చు అన్నారు. క్షణికావేశంలో ఇరువర్గాలు చిన్న చిన్న తగాదాలు పడి కేసులు నమోదు జరిగి కోర్టు చుట్టూ తిరుగుతూ తమ తమ విలువైన సమయాన్ని వృధా చేసుకోకుండా కోర్టులో తమ తమ పై ఉన్నటువంటి కేసులను రాజీచేసుకుని సామరస్యంగా స్నేహభావంతో కలిసిమెలిసి ఉండాలి అన్నారు. మరియు న్యాయవాదులు అందరు సహకారం అందించి ఈ లోకదాలత్ నీ విజయవంతం చేయాలనీ, కక్షిదారులకు పెద్ద మొత్తంలో నష్టపరిహారం వచ్చేలా కేసులు పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ సమావేశం నందు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.భవాని చంద్ర, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.సౌజన్య, జూనియర్ సివిల్ జడ్జిలు ఆర్. అనిత, కె. ధన లక్ష్మి, దుర్గా రాణి, బార్ ప్రెసిడెంట్ విష్ణు వర్ధన్ రెడ్డి, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 3 (సిరి న్యూస్)** : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూబ్లిహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇండియన్ ఆర్మీ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ ముఖ్యమంత్రి దిష్టి బొమ్మను సోమవారం సదాశివపేట మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని మద్దికుంట చౌరస్తాలో దహనం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కరణం ఆదిత్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశప్రజలకు మరియు భారత జవాన్లకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు. జూబ్లిహిల్స్ ప్రజలు ఈ వ్యాఖ్యలకు తప్పకుండా బుద్ధి చెపుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు నామ హరిష్, ఉక్కిస భరత్ యాదవ్, జిల్లా నాయకులు ప్యాలారం జగన్నాథ్ రెడ్డి, జంజీరాల విజయ్ కుమార్, మండల పార్టీ నాయకులు శ్రీకాంత్, విఠల్, శ్రీకాంత్, ప్రశాంత్, లక్ష్మణ్, నాగరాజు, మొగులయ్య, సుభాష్, అనిల్, సత్యనారాయణ, రాజిరెడ్డి, శ్రీకృష్ణ, రాజేష్, వంశీ, రవి, సాకేత్, స్నేహిత్, సాయిచరణ్, నాగేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బస్సు ప్రమాద ఘటన బాధాకరం



**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 3 (సిరి న్యూస్)** : రంగారెడ్డి జిల్లాలో జిల్లా చేవెళ్ల సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించిన విషయం తెలిసిందే. చేవెళ్లలోని మీర్జాపూర్ శివారులో ఆర్టీసీ బస్సును కంకర లోడుతో వెళ్తున్న టిప్పర్ ఢీ కొట్టింది. ఈ దుర్ఘటనలో 21 మంది ప్రాణాలు కోల్పోయారు. కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కంది మండలం కార్మిక విభాగం, సంగారెడ్డి జిల్లా బీసీ సంక్షేమ సంఘం కార్మిక విభాగం అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. రంగారెడ్డి జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణనష్టం చాలా బాధాకరం. ఈ సమయంలో బాధిత ప్రజలు, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను అని వారు ఒక ప్రకటనలో తెలియజేసారు.

# ప్రమాదవశాత్తు నీట మునిగి ఇద్దరు చిన్నారులు దుర్మరణం





**అమీన్ పూర్, నవంబర్ 3 (సిరిన్యూస్)** :అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని హెచ్ ఎం టీ స్వర్ణపురి కాలనీ లోని అర్బన్ రైస్ స్ప్రింగ్ ఈస్ ఇన్ ద ఏయిర్ అపార్ట్మెంట్ లో నివాసం ఉంటున్న శరగడం షణ్ముఖ కుమార్ కుమార్తె ప్రజ్ఞ (9), విజయ్ రెడ్డి కుమార్తె ఆధ్వీక రెడ్డి (8) ఈ నెల 2 న సాయంత్రం అదే కమ్యూనిటీలో ఉండే స్విమ్మింగ్ పూల్ లోకి ఈత కొట్టడానికి వెళ్ళి, ప్రమాదవశాత్తుbనీట మునిగారు. కొన ఊపిరి తో ఉన్న ఇద్దరు చిన్నారుల్లో ప్రజ్ఞను మియాపూర్ లోని లోటస్ హాస్పిటల్ కి చికిత్స కోసం తరలించగా హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ప్రజ్ఞ నిన్న రాత్రి చనిపోయింది. అద్వికరెడ్డిని కొండాపూర్ హోలిస్టిక్ హాస్పిటల్ కి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందింది. అర్బన్ రైజ్ ఫెసిలిటీ మేనేజ్మెంట్ ఎటువంటి ముందస్తు జాగ్రతలు తీసుకోపోవడం, అజాగ్రత్తగ నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లనే ఇద్దరు పిల్లలు నీట మునిగి చనిపోయినట్టు తల్లిదండ్రులు అమీన్ పూర్ పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు అమీన్పూర్ సిఐ నరేష్ కేసు నమోదు చేశారు.

# బిస్లరీ పరిశ్రమ వద్ద సీఐటీయూ యూనియన్ జెండావిష్కరణ




సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 3 (సిరి న్యూస్) : ఐడిఏ పాశమైలారం లోని బిస్లరీ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ వద్ద సిఐటియు యూనియన్ జెండాను యూనియన్ అధ్యక్షులు అతిమేల మాణిక్ ఆవిష్కించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య, సిఐటియు కార్యదర్శి జి సాయిలు యూనియన్ అధ్యక్షులు అతిమేల మాణిక్ మాట్లాడుతూ చట్టబద్ధంగా ప్రజాస్వామ్య యుతంగా యూనియన్ ఏర్పాటు చేసుకున్న బిస్లరీ కార్మికులకు అభినందన తెలియజే శారు. కార్మికుల భద్రత సంక్షేమం సిఐటియు లక్ష్యం అన్నారు. కార్మికుల హక్కుల కోసం రాజులేని పోరాటాలు సిఐటియు నిర్వహి స్తుందని అన్నారు. కార్మికుల సమస్య పరిష్కా రానికి బిస్లరీ యాజమాన్యం సానుకూలంగా స్పందిస్తూ యూనియన్ తో చర్చలు జరపడా నికి ముందుకు రావాలని అన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలు యాజమాన్యం మానుకో వాలని అన్నారు. చట్ట విరుద్ధంగా కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తే పోరాటాలు తప్పదని అన్నారు.. కార్మికులు ఐక్యంగా తమ న్యాయమైన డిమాండ్లకు సాధనకు పోరాడా లని అన్నారు. బిస్లరీ కార్మికులకు అండగా సిఐటియు జెండా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిస్లరీ ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రెటరీ ఎన్ శేఖర్ రెడ్డి సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు శాంత కుమార్, రాజు, సుధాకర్, నాయకులు వెంకటేష్, సంతోష్ గౌడ్, రోషన్, లకన్ మల్లేష్ జైపాల్ చంద్రయ్య బిస్లరి యూనియన్ నాయకులు నాగరాజు ప్రవీణ్ గౌడ్, కృష్ణకు మార్ అజయ్ ఠాకూర్, సతీష్ గౌడ్ నవీన్, బిస్లరీ కార్మికులు కిర్పీ, సెనర్జీ, సువెన్ ఫార్మా, హింజల్ యూనియన్ల నాయకులు, సిఐటియు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని
# ప్రారంభించిన సంగారెడ్డి ఎమ్మెల్యే



సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 3 (సిరి న్యూస్) : సంగారెడ్డి జిల్లా ఇస్మాయిల్ ఖాన్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ప్రారంభించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సూచించారు. కెసిఆర్ పాలనలో రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి సకాలంలో వారికి డబ్బులు జమ చేసే విధంగా కృషి చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో రైతుల ఇబ్బందులు వర్ణాతీతం అని, కాంగ్రెస్ పాలనలో రైతులు సంతోషంగా లేరని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయరంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని ఎమ్మెల్యే మండిపడ్డారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తగిన బరువులు, గోనె సంచులు, టార్పాలిన్లను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. రైతులకు ఎలాంటి కష్టం వచ్చిన వారికి అండగా ఉంటామని భరోసా నిచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు చక్రపాణి, గోనెలా రఘు, అధికారులు, రైతులు ఉన్నారు.

- స్థానికులకు డబుల్ బెడ్ రూమ్ ఇవ్వరా
- నిజమైన లబ్ధిదారులకు మొండి చెయ్యి
- బీహార్, ఫాస్ట్ ఫుడ్, షాపులు నడిపే వాళ్లకు డబల్ బెడ్ రూమ్ లా
- ఇందిరమ్మ ఇల్లు రాలేదు
- డబుల్ బెడ్ రూమ్ రాలేదు
- 6వ వార్డు చెందిన మ్యాతరి ఎల్లమ్మ భర్త రాజయ్య ఆవేదన



# బీహార్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్స్ నడిపే వారికి డబుల్ బెడ్ రూమ్ ఇస్తారా

అందోల్ నవంబర్ 3 (సిరిన్యూస్) : అందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో 6వ వార్డ్ కి చెందిన మ్యాతరి ఎల్లమ్మ భర్త రాజయ్య గత 50 సంవత్సరాల నుండి కుమ్మ రిగూడెంలో గ్రామంలో నివసిస్తున్నారు. ఆయనకు ఒక కొడుకు, ఒక కూతురు, కోడలు, ఇక్కడే పుట్టి పెరిగి కొడుకు పెళ్లి చేశాడు. ఇల్లు లేక కిరాయి ఇంట్లో ఉంటున్నాడు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో డబల్ బెడ్ రూమ్ ఇవ్వలేరు, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇవ్వలేరు అంటే మేము అర్హులం కామా, కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు అని చెప్పి ఇల్లు ఉన్న వారికే ఇల్లు మంజూరు చేశారు, నాలాంటి వారి పరిస్థితి ఏంటి? ఒక్క అధికారి కూడా పట్టిం చుకోవడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఇల్లు ఇస్తామని చెప్పి నట్టేట ముంచిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు ఇల్లు అడుగుతే చూద్దాంలే ,చేద్దాంలే ,అని మాయమాట చెప్పుకుంటూ తప్పించుకుంటున్నారు. రాబోయే ఎలక్షన్లో మున్సిపల్ ఎలక్షన్లు మా దగ్గరకు ఓట్లు అడగడానికి వచ్చినప్పుడు తగిన గుణపాఠం చెబుతామని రాజయ్య అన్నారు.

# డ్రగ్స్ వల్ల వచ్చే ప్రమాదాలపై అవగాహన

- విజయ వంతం గా బజరంగ్ దళ్ నషా ముక్త్ భారత్ అభియాన్
- ముఖ్యఅతిథిగా పటాన్ చెరు సీఐ వినాయక రెడ్డి
- ముఖ్య వక్తగా బజరంగ్ దళ్ తెలంగాణ సహ సంయోజక్ శ్రీకాంత్




పటాన్ చెరు, నవంబర్ 3 (సిరి న్యూస్) : విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుండే క్రమ శిక్షణ అలవర్చు కోవాలని పటాన్ చెరు సీ ఐ వినాయక రెడ్డి అన్నారు. సోమవారం నాడు స్థానిక ముదిరాజ్ భవన్ లో పటాన్ చెరు ప్రఖండ నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ప్రఖండ పరిధి లోని వివిధ పాఠశాలలు కళాశాలల విద్యా ర్థులతో జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ వినాయక రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అలాగే బజరంగ్ దళ్ ప్రాంత సహ సంయోజక్ కొండా శ్రీకాంత్ కూడా ముఖ్య వక్తగా పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థి దశ నుంచే మంచి అలవాట్లు నేర్పించే దిశగా ఉపాధ్యాయులు తల్లి దండ్రులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి జయరాం, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఎట్టయ్య, జిల్లా ఉపాధ్యక్షులు రవి, జిల్లా సంపర్క ప్రముఖ్ శ్రీధర్, బజరంగ్ దళ్ జిల్లా సహ సంయోజక్ మనోజ్, బజరంగ్ దళ్ జిల్లా సురక్ష ప్రముఖ్ లక్ష్మణ్, పటాన్ చెరు ప్రఖండ సహ ప్రముఖ్ సూరజ్, సురక్ష సహ ప్రముఖ్ నాయుడు, గోరక్ష ప్రముఖ్ సాయి తేజ, విద్యార్థి ప్రముఖ్ అక్షయ్, సప్తాహిక్ మిలన్ ప్రముఖ్ విజయ్, బజరంగ్ దళ్, ఎబివిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన ఆలయం



అమీన్ పూర్, నవంబర్ 3, (సిరిన్యూస్) :అమీన్ పూర్ మునిసిపల్ పరిధి బీరంగూడ లోని శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయం కార్తీక మాసం రెండో సోమవారం తెల్లవారుజాము నుంచే భక్తులతో కిట కిటలాడుతోంది. చార్మినార్ ఏసీపీ కృష్ణారావు, మున్సిపల్ చైర్మన్ జ్యోతిరెడ్డి పలువురు అధికారులు, రాజకీయ నాయకులు తమతమ కుటుంబ సభ్యులతో ఉదయాన్నే వచ్చి స్వామి వారిని దర్శించుకుని, పంచా మృతాలతో అభిషేకం, అమ్మవారికి కుంకుమార్చనలు వంటి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. వచ్చిన అతిథులకు ఆలయ కమిటీ తరపున చైర్మన్ సుధాకర్ యాదవ్ వారిని శాలువాలతో ఘనంగా సత్క రించారు ఈ సందర్భంగ చైర్మన్ సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ కార్తీక మాసాన్ని పుర స్కరించుకుని మునుపెన్నడూ లేని విధంగా బీరంగూడ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారని అన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని బారీగేట్లు, తడకల పందిర్లు, మంచినీటి వసతులు, శౌచా లయాలు, వంటి వసతులు కల్పిస్తూ ఆలయా నికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల గకుండ పకడ్బందీ ఏర్పాట్లు చేశామన్నారు. శ్రీశైలం తర్వాత శ్రీశైలంగ పిలుచుకునే పుణ్య క్షేత్రంగ పేరుగాంచిన భ్రమరాంబిక మల్లికా ర్జున స్వామి ఆలయాన్ని అందరి సహకా రంతో మరింత అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ శశిధర్ గుప్తా, ప్రధాన అర్చకులు ప్రహ్లాద శర్మ, సంగమేశ్వర్, రవి పంతులు, పాలక మండలి సభ్యులు మహిపాల్ రెడ్డి, చంద్రశే ఖర్, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మండల నేతలు చూపు పీఏసీఎస్ చైర్మన్ కుర్చీ వైపు



**వెల్దుర్తి నవంబర్03,( సిరి న్యూస్):** వెల్దుర్తి మండల కాంగ్రెస్ బీఆర్ఎస్ ముఖ్య నేతల కు ఈసారి రిజర్వేషన్లు కలిసి రాకపోవడంతో నేతల అందరి చూపు పిఏసిఎస్ చైర్మన్ కుర్చీ వైపే ఉందని మండలంలోని ద్వితీయ స్థాయి నాయకత్వంతో బయట గుసగుసలు వినిపిస్తున్నాయి. ఎందుకంటే గతంలో రెండు పర్యాయాలు రిజర్వేషన్ కలిసి రావడంతో మండలంలోని ముఖ్య నేతలు అందరికీ ఏదో ఒక పదవి పొంది ఉన్నారు కావున ఆ రెండు పర్యాయాలు నేతలు సడి సప్పుడు కాకుండా ఉన్న పదవితోనే సంతోషపడ్డారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత అనుకున్న స్థాయిలో రిజర్వేషన్ కలిసి రాకపోవడం అలాగే మండలంలోని ముఖ్య నేతలకు ఎవరికి కూడా ఆయా గ్రామపంచాయతీలో కలిసి రాకపోవడం , జడ్పిటిసి ఎంపీపీ స్థానాలు కూడా ముఖ్య నేతలకు కలిసి రాకపోవడం, వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని ముఖ్య నేతల చూపు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ కుర్చీ వైపు చూడడం ఏ మాత్రం తప్పు లేదంటూ మండలంలోని నేతలు అభిప్రాయపడుతున్నారు. ఈ విషయంలో ఇటు కాంగ్రెస్ అటు బిఆర్ఎస్ మండల నాయకులు ఏ తరహాలో పోటీ పడతారు అన్న విషయాన్ని వేచి చూడవలసి ఉంటుందని మండల నాయకత్వం ఎదురు చూస్తున్నారు.

## బోధనేతర సిబ్బంది కోసం
# దరఖాస్తుల ఆహ్వానం



**నార్సింగి, నవంబర్ 03 (సిరి న్యూస్):**"నార్సింగి" కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల లో పలు బోధనేతర సిబ్బంది ఖాళీల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని పాఠశాల ప్రత్యేక అధికారి మమత ఒక ప్రకటనలో తెలిపారు. హెడ్ కుక్, అసిస్టెంట్ కుక్, అటెండర్, నైట్ వాచ్మెన్, స్వీపర్, స్కావెంజర్ కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని, ఆసక్తి గల మహిళలు చేగుంట మండలం లోని రెడ్డిపల్లి లో నిర్వహించబడుతున్న "నార్సింగి" కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల లో నవంబర్ 7 సాయంత్రం 4 గం. లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ ఖాళీలకు నెలవారీ జీతం 9750 రూ. అని, హెడ్ కుక్, అసిస్టెంట్ కుక్, అటెండర్, నైట్ వాచ్మెన్ కొరకు 10 వ తరగతి ఉత్తీర్ణత పొందిన వారు స్వీపర్, స్కావెంజర్ కోసం 7 వ తరగతి ఉత్తీర్ణులైన వారు అర్హులు అని తెలిపారు. నార్సింగి మండలానికి చెందిన మహిళలు మాత్రమే అర్హులని ఆసక్తి గల వారు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల లో దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రత్యేక అధికారి మమత విజ్ఞప్తి చేశారు.

## ధాన్యం తేమ శాతం 17 కంటే తక్కువగా ఉండాలి



**పెద్ద శంకరంపేట నవంబర్ 2 (సిరి న్యూస్) :** మండలంలోని వీరోజి పల్లి ,జుక్కల్, కొత్తపేట ,రామోజీపల్లి వరి ధాన్య సేకరణ కేంద్రాలను సోమవారం మండల వ్యవసాయ అధికారి నాగం కృష్ణ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని ప్యాడి శుభ్ర పరిచే యంత్రం ద్వారా శుద్ధిచేసి తేమ శాతం 17 కంటే తక్కువగా ఉంచి సేకరణ కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. ఐకెపి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కేంద్రాల ఇన్చార్జిలతో మాట్లాడుతూ ప్రామాణిక నాణ్యత ప్రమాణాలు (ఎఫ్ ఏ క్యూ) ప్రకారం ధాన్యాన్ని సేకరించాలని, అందులో తాలు, మట్టి పెళ్ళలు లేకుండా పరిశుభ్రమైన ధాన్యం మాత్రమే స్వీకరించాలని ఆదేశించారు. అధికారులు రైతులకు అవసరమైన మార్గదర్శకాలు ఇవ్వడం, ధాన్యం నాణ్యత పై అవగాహన కల్పించడం వంటి చర్యలు చేపట్టారు..

# అంగన్వాడి భవన నిర్మాణానికి స్థల సేకరణ



**మనోహరాబాద్, నవంబర్ 3. సిరి న్యూస్ :** గ్రామస్తుల సహకారంతో అంగన్వాడి భవన నిర్మాణానికి గ్రామ కంఠస్థలాన్ని ఐసిడిఎస్ అధికారిని సేకరించారు. మండలంలోని పరకి బండ గ్రామపంచాయతీ పరిధిలోని తుపాకులపల్లి మధిర గ్రామంలో అంగన్వాడీ కేంద్రానికి సొంత భవనం లేదు. దీంతో గత కొన్ని ఏళ్లుగా ప్రభుత్వ పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ఆ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య అధికం కావడంతో అంగన్వాడి నిర్వహణ ఇబ్బందిగా మారింది. ఇది గమనించిన గ్రామస్తుల కోరిక మేరకు సోమవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ ఐసిడిఎస్ సూపర్వైజర్ మెహతా సలీం గ్రామానికి చేరుకొని గ్రామస్తులతో మాట్లాడారు. గ్రామంలో ఉన్న గ్రామ కంఠస్థలాన్ని పరిశీలించి అంగన్వాడి భవన నిర్మాణానికి స్థలం ఇవ్వడానికి సమ్మతించారు. సేకరించిన స్థలాన్ని గ్రామస్తులు సమక్షంలో తీర్మానం చేసి పై అధికారులకు నివేదిస్తామని సూపర్వైజర్ తెలిపారు. నిధులు మంజూరు కాగానే పక్క భవన నిర్మాణం చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బొల్లబోయిన నరేందర్, గాంతి కొమురెల్లి ,గాంతి ఆంజనేయులు, నిమ్మల వెంకటేష్, అంగన్వాడి టీచర్ శ్యామల , గాంతి సత్యనారాయణ గాంతి, గండి నెల్లూరు, గండి యాదమ్మ, అయ్య మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు షూలు, ఐడెంటిటీ కార్డుల పంపిణీ



**చిన్న శంకరంపేట్ నవంబర్ 03 (సిరి న్యూస్):** మండల పరిధిలోని చందాపూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సోమవారం ఉపాధ్యాయులు షూలను పంపిణీ చేశారు పాఠశాలలో చదువుకుంటున్న 18 మంది విద్యార్థులకు షూలతో పాటు ఐడి కార్డులు నవోదయ ఎంట్రన్స్ బుక్కులను పంపిణీ చేశారు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పరమేశ్వర్ రెడ్డి తన సొంత ఖర్చులతో విద్యార్థులకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు తోటవ పాఠశాల చైర్మన్ లావణ్య విద్యార్థులు ఉన్నారు.

## రేవంత్ రెడ్డిపై దేశ ద్రోహి కేసు నమోదు చేయాలి



**చిన్న శంకరంపేట నవంబర్ 03 (సిరి న్యూస్):** భారత సైన్యానికి వ్యతిరేకంగా మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి పై దేశద్రోహం కేసు నమోదు చేయాలని బిజెపి మండల నాయకులు సోమవారం చిన్న శంకరంపేట ఎస్సై నారాయణకు ఫిర్యాదు చేశారు జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని మోడీని సైనికులను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండించారు ముఖ్యమంత్రి ఓదాలా ఉండిదేశ సైనికులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైన కాదన్నా రూ ఈ కార్యక్రమంలో బిజెపి మండల శాఖ అధ్యక్షుడు రాజు నాయకులు నరేందర్ రెడ్డి శ్యామ్ మండలంలోని వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# టీఎన్జీవో లో 15 మంది పంచాయితీ కార్యదర్శుల చేరిక



**చిలిపిచేడ్ నవంబర్ 03 (సిరి న్యూస్) :** పంచాయతీ కార్యదర్శుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే TPSDF(TNGO) సంఘంలో 15 మంది పంచాయతీ కార్యదర్శులు సభ్యత్వం తీసుకున్నారు పంచాయతీ కార్యదర్శుల పురం అధ్యక్షుడు జంగం నాగేష్ కుమార్ ఆధ్వర్యంలో చిలిపిచేడ్ మండలంలో ఈ సమావేశం జరిగింది.గతంలో తమ సమస్యలు చాలా వరకు పరిష్కారం అయ్యాయని భవిష్యత్తులోనూ సంఘం ద్వారా పోరాటం కొనసాగిస్తామని కార్యదర్శులు తెలిపారు. గతంలో ఉన్నటువంటి చాలా సమస్యలు పరిష్కరించడం జరిగినది భవిష్యత్తులో కూడా పంచాయతీ కార్యదర్శుల సమస్యలపై నిరంతరం పోరాటం చేయుటకు సిద్ధంగా ఉన్నామని తెలపడం జరిగినది ఇట్టి సమావేశంలో పాల్గొన్న వారు కార్యక్రమంలో మెదక్ జిల్లా టీఎన్జీవో ప్రచార కార్యదర్శి ముత్యాల, నరసింహులు, నాయకులు వెంకటేష్, విశాల్,చిలిపిచేడ్ సభ్యత్వ తీసుకున్న వారు తిరుపతి, కృష్ణ,హనుమంత్, ఆనందు, ప్రశాంతు, వెంకట్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



**తూప్రాన్ విద్యుత్ అధికారులు నిర్వహించిన విద్యుత్ వినియోగదారుల రోజు నాడు పలు సమస్యల మీద సబ్ డివిజన్ పరిధి గ్రామాల ప్రజలు తమ సమస్యల మీద 23 కంప్లైంట్లు వచ్చినాయని వెంకటాపూర్ గ్రామంలో సింగిల్ ఫేస్ కరెంటు గంటల తరబడి పోతున్న కారణంగా 15 కెవి ని మార్చి 25** కే.వి ని పెట్టే ఏర్పాట్లు తొందరలోనే చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో.డి ఈ గరత్ మంత్ రాజ్ ఎడి శ్రీనివాస్ ఏఈ వెంకటేశ్వర్లు విద్యుత్ అధికారులు ప్రజలు శ్రీపాల్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి ఆంజనేయులు గౌడ్ బిక్షపతి యాదవ్ పాల్గొన్నారు..

తూప్రాన్, (సిరి న్యూస్) :

# ఉప ఎన్నికల ప్రచారంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి



**తూప్రాన్ నవంబర్ 3 సిరి న్యూస్ :** జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో ఉప ఎన్నికల సందర్భంగా రైమత్ నగర్ వినాయక నగర్ లో ప్రచార కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారితో కలిసి ప్రచార కార్యక్రమాలలో పాల్గొంన గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే సిద్దిపేట్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం సోమవారం రోజు నాడు ఇంటింటి ప్రచార కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన ఉచిత పథకాల గురించి వివరిస్తూ ప్రచారం సాగించారు నర్సారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలకు ప్రజలే ఆదరించి ఓట్లు వేసి నవీన్ యాదవ్ ను ఎమ్మెల్యే గా గెలిపిస్తారు అని ధీమా వ్యక్తం చేశారు వీరితోపాటు గజ్వేల్ నియోజకవర్గం తూప్రాన్ నుండి మాజీ ఎంపీ టీ సీ లు సర్పంచులు తూప్రాన్ మున్సిపల్ టౌన్ ప్రెసిడెంట్ చిన్న నాగరాజు గౌడ్ జింక మల్లేష్ మామిళ్ళ కృష్ణ అనిల్ అజయ్ ప్రచారంలో పాల్గొన్నారు

# గిరిజన తండాలో సొంత నిధులతో బోరు

- నీటి సమస్యను పరిష్కరించిన అపర భగీరథుడు
- తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త





**శివంపేట్ నవంబర్ 3 ( సిరి న్యూస్)** శివంపేట మండల కేంద్రంలోని సీతారాం తండాలో మంచినీటి సమస్య ఉందని, మా సమస్యను పరిష్కరించగలరని శివంపేట మండల ఆపద్బాంధవుడు, సంఘ సేవకులు ,తాజా మాజీ జెడ్పిటిసి పబ్బమహేష్ గుప్తా దృష్టికి తీసుకువెళ్లారు. తక్షణమే గిరిజన తండా వాసుల కోరిక మేరకు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా సొంత నిధుల నుండి బోరు వేయించి నూతన బోరు మోటర్ ను గిరిజన వాసుల ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ వేమారెడ్డి కుమ్మరి శంకర్,చరివిరాల అశోక్ కుమార్,బాలేష్,సుమన్ గారి రవీందర్ గౌడ్,సీతారాం తాండ గ్రామ శాఖ అధ్యక్షులు రాజేందర్ నాయక్,శ్రీనివాస్,చందర్, విజయ్, మహేందర్, అశోక్, మాలోత్ రాజు,మాజీ ఉపసర్పంచ్ కోలియా,ధంజా శ్రీను, కోలా పాండు, బదిలీ,అనిత, హోలీ, లక్ష్మి, శాంత, సక్కుబాయి, మరియు పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# జాతీయ స్థాయి పోటీల్లో తెలంగాణ సత్తా చాటాలి

- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- ఎస్జీఎఫ్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు ట్రాక్ సూట్ల పంపిణీ

**పటాన్ చెరు, నవంబర్ 3,(సిరి న్యూస్)** : త్వరలో జరగనున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జాతీయ స్థాయి పోటీలలో తెలంగాణ రాష్ట్ర సత్తాను చాటాలని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఇటీవల పటాన్ చెరు లో జరిగిన ఎస్జీఎఫ్ రాష్ట్రస్థాయి అండర్ 14 బాలురు, బాలికల, కబడ్డీ, అండర్ 17 బాలుర వాలీబాల్ పోటీలలో విజేతలు ఆదరించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు, కోచ్ లకు సోమవారం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ సొంత నిధులతో కొనుగోలు చేసిన ట్రాక్ సూట్లను ఆయన పంపిణీ చేశారు. జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులకు రవాణా భత్యం అందించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వతహాగా క్రీడాకారుడైన తాను క్రీడల అభివృద్ధికి ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందిస్తున్నారని తెలిపారు. పటాన్ చెరు నియోజక వర్గాన్ని ఆదర్శ క్రీడా కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో పటాన్ చెరు పట్టణంలో వివిధ క్రీడల్లో జాతీయస్థాయి పోటీలు నిర్వహించబోతున్నట్లు తెలిపారు. విద్యతో పాటు క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించేలా తల్లిదండ్రులు తమ విద్యార్థులను ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. జాతీయ స్థాయి పోటీల్లోనూ మెరుగైన ప్రదర్శన అందించి తెలంగాణ రాష్ట్ర కీర్తిని ఎగురవేయాలని కోరారు. పటాన్ చెరు డీఎస్పీ ప్రభాకర్, మాజీ ఎంపీపీలు యాదగిరి యాదవ్, శ్రీశైలం యాదవ్, దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, దశరథ్ రెడ్డి, సిఐలు వినాయక రెడ్డి, లాలు నాయక్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, మండల విద్యాశాఖ అధికారులు పిపి రాథోడ్, నాగేశ్వర్ రావు నాయక్ పాల్గొన్నారు.

# చేవెళ్ల దుర్ఘటన బాధాకరం..

- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఉప్పరి ఆంజనేయులు
- ప్రభుత్వం వెంటనే చేవెళ్ల రోడ్డు పై ప్రత్యేక దృష్టి పెట్టాలి



**శివంపేట్ నవంబర్ 3 ( సిరి న్యూస్)** చేవెళ్ల రోడ్డు ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన శివంపేట మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పరి ఆంజనేయులు ముదిరాజ్ . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం చేవెళ్ల రోడ్డులో రెండో ఘటన లారీ ఘటన మరవకముందే ఇది అదే రోడ్లో మళ్లీ జరగడం బాధాకరమని అన్నారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఖానాపూర్ స్టేజీ సమీపంలో ఆర్టీసీ బస్సు-కంకర టిప్పర్ ఢీకొని జరిగిన రోడ్డు ప్రమాదం ఎంతో విషాదకరమని ఈ దుర్ఘటనలో 24 మంది ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరమని, మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలబడాలని డిమాండ్ వ్యక్తం చేశారు. గాయపడిన వారికి తక్షణమే మెరుగైన వైద్యంఅందించాలిని, క్షతగాత్రులు త్వరితగతిన కోలుకోవాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నాను అని శివంపేట మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పరి ఆంజనేయులు ముదిరాజ్ అన్నారు.

## రేపే కార్తీక మాస పూజలు





**తూప్రాన్ నవంబర్ 3 సిరి న్యూస్ :** కొలిచి మొక్కితే కోరికలు తీర్చే రామలింగేశ్వర స్వామిగా దర్శనమిస్తున్న శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి దేవస్థానం జెజపట్నం తూప్రాన్ మండలం ఇస్లాంపూర్ గ్రామంలో పురాతన రామలింగేశ్వర స్వామి దేవస్థానం లో కార్తీక మాస పూజలు జరుగుతున్నాయి.ఎంతో విశిష్టమైన శివ కేశవులకు ప్రీతి పాత్రమైన మాసం కార్తీకమాసం .కార్తీక పౌర్ణమి మరింత విశిష్టం ప్రతి సంవత్సరం ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించే. కార్తీక పౌర్ణమి .విశిష్ట కార్యక్రమం అఖండ దీపారాధన(నంది కొండపై)జ్వాల తోరణం దశ సహస్ర దీపోత్సవం ఏకాదశ రుద్రాభిషేకం స్వామి వారి కళ్యాణం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించబడును ఈ కార్తీక పౌర్ణమికి మరింత ఘనంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నాం.కావున భక్తులు ఈ బుధవారం రోజు సాయంత్రం అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి సేవలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరుతున్నాం శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి దేవస్థానం.

# బాధితునికి ఎల్ఓసి చెక్కుల అందజేత




**చిలిపిచేడ్ నవంబర్ 03( సిరి న్యూస్):** గత వారం రోజుల నుంచి ప్రమాదానికి గురై నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గుజిరి తాండ గ్రామ పంచాయతీ చిలిపిచేడ్ మండలం కి చెందిన రామావత్ చక్రియకు మెరుగైన చికిత్స నిమిత్తం ఆసుపత్రి ఖర్చుల కోసం మంజూరైన₹ 200,000 రూపాయల చెక్కును నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి చేతుల మీదుగా గుజిరి తాండ తాజా మాజీ సర్పంచ్ రాకేష్ కు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పీ కో ఆప్షన్ సభ్యులు మన్సూర్ గారు మండలం ముఖ్య నాయకులు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. దుర్గారెడ్డి,శ్రీకాంత్ రెడ్డి, రాజిరెడ్డి, విట్టల్ రెడ్డి గారు ఉన్నారు.

# ప్రయాణికులు, కార్మికుల భద్రతపై దృష్టి సారించాలి



- **అధికారుల అసమర్థ నిర్లక్ష్యంతో ప్రాణాలు కోల్పోతున్న ప్రజలు**
- **మిర్యాగూడ బస్సు ప్రమాద ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఉమ్మడి మెదక్ జిల్లా హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ అధ్యక్షులు మెట్టుశ్రీధర్**

**పటాన్ చెరు, నవంబర్ 3 (సిరిన్యూస్)** :వరుస ప్రమాదాల కారణంగా ప్రజలు ప్రాణాలు కోల్పోవడానికి ప్రభుత్వ అసమర్థత అధికారుల అలసత్వమే కారణమని ఉమ్మడి మెదక్ జిల్లా హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ అధ్యక్షుడు మెట్టు శ్రీధర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మైనింగ్ వ్యాపారులు నిబంధనల కు విరుద్ధంగా అధిక లోడు తో వాహనాలను నడపడం కారణంగా, దుమ్ము ధూళి వాహన దారులపై పడటం, నెంబర్ ప్లేట్లు లేకుండా ఇష్టా రీతిన వాహనాలు తిరుగితున్న వారి పై చర్యలు తీసుకోకపోవడం లేదన్నారు. ఈ కారణంగానే ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. పటాన్ చెరు నియోజకవర్గ పరిధి లోని లక్డారం గ్రామంలో అధిక లోడు కలిగిన టిప్పర్ ల కారణంగా అనేకమంది ప్రాణాలు కోల్పోయారని తరచు జాతీయరహదారి 65 పైన ప్రమాదాలకు ఒవర్లోడ్ టిప్పర్లు కారణం అవుతున్నాయని మెట్టు శ్రీధర్ గుర్తు చేశారు. ప్రవేటు బస్సు ట్రావెల్ ప్రమాద ఘటన మరువక ముందే ఇటువంటిది జరగడం దురదృష్టకరమని కంపెనీలో ప్రమాదాల కారణంగా అనేక మంది కార్మికులు మరణిస్తున్నారన్నారు . కాబట్టి ప్రభుత్వం కార్మికులు ప్రయాణికుల భద్రత పై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రమాదాలు జరిగినప్పుడు మాత్రమే తనిఖీలు చేస్తున్న అధికారులు నిద్ర మత్తు వీడి ప్రజల ప్రాణాలను కాపాడాలని, ఈ సందర్భంగా మెట్టు శ్రీధర్ డిమాండ్ చేశారు.

# గణితంలో మొహమ్మద్ ఇమామ్ పాషాకు పీహెచ్‌డీ



**పటాన్ చెరు, నవంబర్, 3 (సిరి న్యూస్) :** హైదరాబాదు లోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి మొహమ్మద్ ఇమామ్ పాషా డాక్టరేట్ కు అర్హత సాధించారు. వివిధ రకాల మెట్రిక్ స్థలాలలో స్థిర, జత చేయబడిన స్థిర బిందువుల ద్వారా వినియోగం పై అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. సంక్లిష్ట గణిత సమస్యలను పరిష్కరించడం లో స్థిర-బిందువు సిద్ధాంతం, దాని వినియోగంపై విలువైన అంతర్దృష్టులను అందిస్తుంది. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణిత శాస్త్ర విభాగం మాజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.రామకోటేశ్వరరావు సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ ఇమామ్ పాషా సమగ్ర సమీకరణాలు, భిన్న అవకలన సమీకరణాలు, మాతృక సమీకరణాల వ్యవస్థలు, హోమోటోపీ సమస్యలను విస్తరించి ఉన్న అనువర్తనాల తో స్థిర, జత చేయబడిన స్థిర పాయింట్ పరిష్కారాలను నిర్ణయించడానికి వినూత్న పద్ధతులను అన్వేషించినట్టు తెలిపారు. ఈ అధ్యయనం వివరణాత్మక ఉదాహరణల ద్వారా ఒక నూతన విధానాన్ని అందిస్తుందని, దాని ప్రభావం, వాస్తవిక ప్రపంచ ఔచిత్యాన్ని ప్రదర్శిస్తుందన్నారు. గణిత విశ్లేషణ, కంప్యూటర్ సైన్స్, అనువర్తిత గణితం వంటి రంగాలలో స్థిర బిందువు సిద్ధాంతం చాలా విస్తృతమైన ప్రభావాలను కలిగి ఉందని, డాక్టర్ ఇమామ్ పాషా యొక్క అధ్యయనం దాని అవగాహన, ప్రయోజనానికి గణనీయమైన విస్తృతిని జోడిస్తోందని వివరించారు. ఈ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టా కు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.




# హంగిర్గా (బి) భూదందాపై ఉన్నత అధికారులతో సమగ్ర విచారణ జరపాలి

**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 3 (సిరి న్యూస్) :** హంగిర్గా (బి) రైతులకు న్యాయం చేయాలని, ఫ్యాక్టరీ పెట్టకపోతే రైతుల భూములు తిరిగి రైతులకు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్ డిమాండ్ చేశారు. సోమవారం హంగిర్గా (బి) రైతులు సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ లో అడిషనల్ కలెక్టర్ మాధురి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్ మాట్లాడుతూ నారాయణఖేడ్ మండలం హంగిర్గా (బి) గ్రామ 35 మంది రైతుల నుండి 140 ఎకరాల భూమిని 2006 సంవత్సరంలో కొంతమంది స్థానికేతరులు ఫ్యాక్టరీ పెట్టి పర్మినెంట్ ఉద్యోగాలు ఇస్తామని నమ్మించి కొనుగోలు చేశారని అన్నారు. ఉద్యోగాలు వస్తాయని ఆశతో తక్కువ ధరకు ఎకరాకు 15000 నుండి 25 వేల వరకు అమ్మినారా అని అన్నారు. భూమి కొనుగోలు చేసి 20 ఏళ్ల అయినా ఫ్యాక్టరీ పెట్ట లేదు ఉద్యోగాలు ఇవ్వలేదని రైతులే భూములు సాగు చేసుకుంటున్నారని అన్నారు. ఇటీవల వేరే వాళ్ళు భూముల్లోకి వచ్చి సర్వే పేరుతో కబ్జా చేయాలని చూస్తున్నారని అన్నారు. ప్రస్తుతం భూముల రేట్లు రెక్కలు రావడంతో ఎకరా భూమి 25 లక్షల నుండి 50 లక్షల వరకు రెటు పలకడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జాలకు పూనుకుంటున్నారని అన్నారు. హంగిర్గా (బి) భూతందపై ఉన్నత రెవెన్యూ అధికారులతో సమగ్ర విచారణ జరపాలని సిపిఎం డిమాండ్ చేస్తుందన్నారు. ఫ్యాక్టరీ కోసం కొన్న భూముల్లో ఫ్యాక్టరీ నిర్మించి ఉద్యోగాలు ఇవ్వాలని, లేనిపక్షంలో రైతుల భూములు రైతులకే తిరిగి ఇవ్వాలని సిపిఎం డిమాండ్ చేస్తుంది అని అన్నారు. హంగిర్గా ( బి) రైతులకు న్యాయం జరిగే వరకు సిపిఎం ఎర్రజెండా అండగా ఉంటుందని అన్నారు. పోరాటంతోనే న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బాబుశెట్టి శ్రీకాంత్, అంజిరెడ్డి, చాంద్ సాబ్, మారుతి, భీమ నాయక్, బాధిత రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పశు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండటం లేదు

- **కలెక్టర్ తో మొరపెట్టుకున్న పాడి రైతులు**



**మెదక్ ప్రతినిధి, సిరి న్యూస్ :** రామాయంపేట మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో గల గ్రామీణ పశు వైద్య శాలలో వైద్య సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండటం లేదని ఆయా గ్రామాల రైతులు సోమవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పాడి రైతులు మాట్లాడుతూ లక్ష్మాపూర్ పశు వైద్య శాల పరిధిలోని కాట్రియాల్, అక్కన్నపేట, లక్ష్మాపూర్, దంతే పల్లి గ్రామాల్లో పాడి రైతులకు వైద్యులు, సిబ్బంది అదుబాటులో లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. వచ్చినా అరగంటో, గంటో ఉండి వెళ్ళిపోతారని ఆరోపించారు.విధులకు గైర్హాజరు అవుతున్న సిబ్బంది పై పలుమార్లు జిల్లా ఉన్నత అధికారులకు పిర్యాదు చేసినా ఏలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. విదుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న సిబ్బంది పై తార్డ్ పార్టీ టో విచారణ చేపట్టి బాద్యులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు.

# రంగంపేట పీఠాధిపతి శ్రీ మాధవా నంద స్వామితో జగ్గారెడ్డి



**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 3 (సిరి న్యూస్) :** రంగంపేట పీఠాధిపతి శ్రీ మాధవానంద స్వామితో కలిసి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి రామ్ నగర్ రామ్ మందిర్ లోపలు అంశాలపై చర్చించారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న ఆశ్రమంలో చేయాల్సిన ఏర్పాట్ల గురించి సమీక్షిస్తూ, అవసరమైన సూచనలు చేశారు. ఆశ్రమంలో అన్ని రకాల వసతులు సమకూర్చేలా అవసరమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సత్తన్న, నారాయణ, తోపాజీ అనంత కిషన్, పవన్ పంతులు, కూన సంతోష్, కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి

- **ప్రజావాణి 32 దరఖాస్తులు**
- **జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 3 (సిరి న్యూస్) :** జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సూచించారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి 32 దరఖాస్తుదారులు తమ సమస్యల పరిష్కారం కోసం అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రతి అర్జీ పై తక్షణ చర్యలు తీసుకుని సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు అలాగే ప్రజల ప్రధాన సమస్యలపై పూర్తి దృష్టి ,పెట్టి పరిష్కార ప్రక్రియలను వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, డి.ఆర్.ఓ పద్మజ రాణి నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# నాణ్యమైన సేవలకు చిరునామా పటాన్‌చెరు పెద్దాసుపత్రి

- నిపుణులైన వైద్యులు.. అత్యాధునిక వసతులు
- సేవల్లో దేశంలోనే ఏడవ స్థానం
- ప్రతి వైద్యుడు సేవా దృక్పథంతో పనిచేయాలి
- సమస్యల పరిష్కారానికి సంపూర్ణ సహకారం
- శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు, నవంబర్,3 (సిరి న్యూస్):** ఆసియాలోని అతిపెద్ద పారిశ్రామిక వాడగా పేరేందిన పటాన్ చెరు పట్టణంలో గల టంగుటూరి అంజయ్య ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నాణ్యమైన సేవలకు చిరునామాగా నిలుస్తోందని స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఈ ఆసుపత్రిని ఆధునిక సౌకర్యాలతో ఆధునికరించడం తో పాటు, రోగులకు కార్పొరేట్ వైద్యం అందిస్తున్నామని తెలిపారు. సోమవారం ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని అన్ని విభాగాలను పరిశీలించారు. రోగులను అడిగి వారు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి అత్యధిక శాతం నిరుపేద లే వైద్యం కోసం వస్తున్నారని.. సేవా దృక్పథంతో వైద్యం అందిస్తూ వారి మన్ననలు పొందాలని వైద్యులకు సూచించారు. ఆస్పత్రి వైద్యులు సిబ్బంది అందించిన సేవల మూలంగానే కేంద్ర ఆరోగ్య శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వేలో పటాన్ చెరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి నాణ్యమైన సేవల విభాగంలో జాతీయ స్థాయిలో ఏడవ స్థానం లభించిందని తెలిపారు. ఇదే దృక్పథంతో మరిన్ని అవార్డులను సాధించాలని కోరారు. ప్రతి సంవత్సరం 1500 కు పైగా ప్రసూతి ఆపరేషన్లు నిర్వహించడంతోపాటు, 2 లక్షలకు పైగా రోగులకు ఔట్ పేషెంట్ విభాగంలో సేవలు అందించడం గర్వనీయమన్నారు. అన్ని విభాగాల్లో 24 గంటల పాటు వైద్య సేవలు అందించడంతోపాటు, వివిధ రకాల ల్యాబ్ టెస్టులు ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో నెలకొన్న పలు సమస్యలను సూపరిండెంట్ చంద్రశేఖర్ ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు. మరమ్మత్తులకు గురైన ఆక్సిజన్ ప్లాంట్లను వెంటనే పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించారు. ఆస్పత్రిలో పరిశుభ్రతకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన డయాలసిస్ యూనిట్ ద్వారా ప్రతి నెల 33 మంది రోగులు చికిత్స పొందుతున్నారని తెలిపారు. రోగుల సంఖ్యకు అనుగుణంగా వైద్యులను నియమించాలని కోరుతూ అతి త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞాపన చేయనున్నట్లు తెలిపారు. అతి త్వరలో మరో అంబులెన్స్ కొనుగోలుకు నిధులు కేటాయిస్తానని తెలిపారు. పేద మధ్య తరగతి కుటుంబాలకు చెందిన ప్రజలు ఎక్కువగా ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తారని, వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ సేవల్లో లోపం ఉండకూడదని ఆదేశించారు. సౌకర్యాలు లేవంటూ రోగులను వేరే ఆసుపత్రులకు రిఫర్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆస్పత్రి సూపరిండెంట్ చంద్రశేఖర్, ఆర్ఎంవో ప్రవీణ, ఆస్పత్రి సలహా సంఘం సభ్యులు రాములు గౌడ్, కంకర సీనయ్య, మాజీ కార్పొరేటర్ అంజయ్య, ఆస్పత్రి వైద్యులు పాల్గొన్నారు.





## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఆత్మ కమిటీ చైర్మన్ కచూర్ రావు




**వట్టిపల్లి నవంబర్ 3 (సిరిన్యూస్) :**వట్టిపల్లి మండల్ కేరూర్ గ్రామంలో మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశానుసారం వరి కొనుగోలు కేంద్రాన్ని ఆత్మ కమిటీ చైర్మన్ కచుర్ రావు ప్రారంభించాడు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండించిన వారి ధాన్యాన్ని ప్రస్తుతం ఏర్పాటు చేసినా కొనుగోలు కేంద్రాలనే విక్రయించి మద్దతు ధర బోనస్ పొందాలని రైతులు దళారులకు ధాన్యం విక్రయించి నష్టపోవద్దని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ కచుర్ రావు , మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాపయ్య, కాంగ్రెస్ అధ్యక్షుడు కృష్ణ గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు కార్తీక్ గౌడ్, చిన్న గౌడ్, బుర్ర గళ్ళ ప్రభాకర్, మల్లేశం, గోపాల్, ఏపీఎం చంద్రశేఖర్, సీఏ నర్సింలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కేతకీ ఆలయాన్ని దర్శించుకున్న ప్రముఖులు



**ఝరాసంగం నవంబర్ 3 (సిరి న్యూస్) :** జిల్లాలో పవిత్ర శైవ క్షేత్రమైన శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయాన్ని కార్తిక మాసం పవిత్ర సోమవారాన్ని పురస్కరించుకుని పలువురు ప్రముఖులు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.మాజీ కేంద్ర రసాయన,ఎరువుల శాఖ సహాయ మంత్రి భగవత్‌కూబా కుటుంబంతో కలిసి స్వామి వారి దర్శనానికి వచ్చారు. వీరితో పాటు వరంగల్ జిల్లా అదనపు ఎస్పీ నల్లమల రవి కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. గర్భగుడిలో గల శివలింగానికి అభిషేకం నిర్వహించి పార్వతీ సమేత సంగమేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ ఈఓ శివరుద్రప్ప శాలువా పూలమాలతో సన్మానించారు.

## కార్తీక మాసంలో శివలింగానికి సహస్త్ర బిల్వపత్ర పూజ



**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 3 (సిరి న్యూస్):** సదాశివపేట పట్టణంలోని స్థానిక శ్రీ ఈశ్వర మార్కండేయ దేవస్థానం నందు కార్తీక మాస సోమవారాన్ని సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ వెంకన్న బాబు మరియు డైరెక్టర్లు, భక్తుల సమక్షంలో ఆ శివయ్యకు పీతిపాత్రమైన సహస్త్ర బిల్వపత్ర అర్చన, రకరకాల పుష్పలతో ప్రతేక అభిషేకము, అర్చనలు నిర్వహించారు. తదుపరి గజస్థంభానికి పై భాగంలో ఆకాశ దీప కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా భక్తులందరి సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు వీరేషం స్వామి, కాశీ నాథం పంతులు, ఆలయ కమిటీ డైరెక్టర్లు మాలె అనిత, మాణిక్యం, రామ కృష్ణ, భక్తులు బాలామణి, తాలెల్మ రాణి, నాగమణి,జయమ్మ, స్వరూప, సరోజ, శారద, మరియు శివ స్వాములు పాల్గొన్నారు. అదేవిధంగా 05 నవంబర్ 2025 బుధవారం రోజున నిర్వహించే కార్తీక పౌర్ణమి సందర్భంగా దీపారాధన కొరకు భక్తులు పెద్ద సంఖ్యలో శివాలయానికి విచ్చేసి పరమ శివునికి ఇష్టమైన జ్వాలా తోరణ కారక్రమంలో పాల్గొని ఆ భగవంతుని కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ అధ్యక్షులు వెంకన్న బాబు (లడ్డు) పిలుపుఇచ్చారు.

# చేప పిల్లల పంపిణీ పారదర్శకంగా నిర్వహించాలి



- నవంబర్ 20 నాటికి లక్ష్యం మేరకు చేప పిల్లలు విడుదల చేయాలి
- రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకాటి శ్రీహరి

**మెదక్, నవంబర్ 3(సిరిన్యూస్) :** చేప పిల్లలు చెరువులకు చేరేలా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి వాకాటి శ్రీహరి సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం హైదరాబాద్ నుంచి మత్స్య శాఖపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశానికి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా మత్స్య శాఖ అధికారి మల్లేష్ పాల్గొన్నారు. చేపల పంపిణీ టెండర్ల ఫైనల్ చేయడం,చేపల పంపిణీ పర్యవేక్షణ ఇతర శాఖల అధికారుల నియామకం, యాక్షన్ ప్లాన్ తయారీ తదితర అంశాల పై రివ్యూ నిర్వహించిన మంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి మాట్లాడుతూ 122 కోట్ల 22 లక్షల ఖర్చు చేసి 83 కోట్ల చేప పిల్లలను 10 కోట్ల రొయ్య పిల్లలను 26 వేల 357 నీటి వనరులలో పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి తెలిపారు. చేపలు పంపిణీ కార్యక్రమం ఇప్పటికే ఆలస్యమైందని, నవంబర్ 20 నాటికి నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు నీటి వనరులలో చేప, రొయ్య పిల్లల విడుదల పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. చేపల పంపిణీ కార్యక్రమం అమలులో చాలా జిల్లాలు వెనుకబడి ఉన్నాయని, కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి నీటి వనరుల్లో చేప పిల్లల విడుదల కార్యక్రమం వేగవంతంగా పూర్తి చేయాలని, ప్రస్తుత సమయంలో నీటి వనరులలో చేపలు విడుదల చేస్తేనే మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. టీమత్స్య యాప్ లో చేప పిల్లల వివరాలు సరఫరాదారుల వివరాలు రవాణా చేసే వాహనం సంపూర్ణ వివరాలను మత్స్య శాఖ అధికారి పకడ్బందీగా నమోదు చేయాలని అన్నారు. చేప పిల్లల పంపిణీ కార్యక్రమం పూర్తి స్థాయిలో పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి నీటి వనరుల దగ్గర ఎన్ని చేప పిల్లలు విడుదల చేస్తున్నామో వివరాలు తెలిసేలా బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. చేప పిల్లల కార్యక్రమం ఆలస్యం అవుతున్న కొద్దీ మత్స్యకారులు ఇబ్బందులకు గురవుతారని, ఆ అంశాన్ని అధికారులు దృష్టిలో ఉంచుకోవాలని మంత్రి సూచించారు. చేపల పంపిణీ కార్యక్రమాన్ని మత్స్య శాఖ అధికారులతో పాటు నీటి పారుదల శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, ఎంపీడీవో, జిల్లా పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పర్యవేక్షించాలని మంత్రి తెలిపారు. జిల్లాలోని ప్రతి రిజర్వాయర్ కు నీటిపారుదల అధికారి, పంచాయతీ అధికారి, చెరువులకు ఎంపీడీవో మండల వ్యవసాయ అధికారి, కుంటలకు పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించాలని అన్నారు. రాబోయే 18 రోజుల పాటు చాలా కీలకంగా ఉంటుందని అన్నారు. గతంలో ఉన్న అభియోగాలను పూర్తిగా తొలగించేలా పారదర్శకంగా ఈ కార్యక్రమం జిల్లాలో నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. చేపల పంపిణీ కార్యక్రమానికి రాజకీయాల కతీతంగా ప్రోటోకాల్ ప్రకారం ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని అన్నారు. చేపల విడుదల సమాచారం సంబంధిత మత్స్యకార సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులకు అందించాలని,చేపల ఉత్పత్తి పెంచడంతో పాటు వాటి విక్రయానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ స్థలాలలో చేపల స్టాల్స్, ఫిష్ మార్కెట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో అతి భారీ వర్షాల వల్ల చెరువులు కుంటలు పొంగి పొర్లుతు ఉండడంతో పంపిణీ కార్యక్రమం ఆలస్యం కావడం జరిగింది అని అతి కొద్ది రోజుల్లోనే నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా చేప పిల్లల పంపిణీ చేస్తామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# అవినీతిని ఉపేక్షించేది లేదు

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్, నవంబర్ 3(సిరిన్యూస్) :** సోమవారం స్థానిక కలెక్టర్ కార్యాలయం లోనీ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఎవరైనా అధికారులు,లేదా వాళ్ల సిబ్బంది అవినీతి మరకలను అంటించుకుంటే సహించేది లేదని, అధికారులకు అవినీతి ఆలోచన ఉంటే విరమింప చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా అధికారులను తీవ్రంగా హెచ్చరించారు.ప్రజల వద్ద నుంచి డబ్బులను తీసుకోవడం చాలా ప్రమాదం అన్నారు. అవినీతి అనేది అతిపెద్ద నేరమన్నారు.అవినీతి అనేది ఒక సర్కిల్ లాగా రోజువారీగా తిరుగుతుందని దానిని అంతమొందించకపోతే అది అందరిని ప్రభావితం చేస్తుందన్నారు.జిల్లాలోనీ అన్ని శాఖలపై





తాను ప్రత్యేక దృష్టి సారించానని, ఎవరైనా ప్రజల నుంచి డబ్బులు వసూలు చేసిన, ఏలాంటి ఆరోపణలు ఎదుర్కొన్న వారిని ఉపేక్షించేది లేదన్నారు.వ్యక్తులు చేసే అనైతిక పనుల వల్ల వ్యవస్థలపై ప్రజలకు నమ్మకం పోతుందని, ప్రజలకు భరోసాగా నిలువవలసిన బాధ్యత అందరి అధికారులపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఏ శ్రీనివాసరావు, జిల్లా రెవెన్యూ అధికారి భుజంగారావు, అధికారులు తదితరులు ఉన్నారు.

# మాజీమంత్రిని పరామర్శించిన పలువురు నేతలు



**వెల్దుర్తి నవంబర్ 3 (సిరి న్యూస్):** వెల్దుర్తి మండల బి ఆర్ ఎస్ నాయకులు సోమవారం రోజు మాజీ మంత్రి సిద్దిపేట్ ఎమ్మెల్యే హరీష్ రావు ను తన నివాసంలో కలిసి పరామర్శించి తన తండ్రి అయిన సత్యనారాయణ రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ జడ్పిటిసి రమేష్ గౌడ్, ఎంపీటీసీ మోహన్ రెడ్డి, మెదక్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణ గౌడ్, డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, శ్రవణ్, మండల ఉపాధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

**మనోహరాబాద్, నవంబర్ 3 (సిరి న్యూస్)** మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావును మనోహరాబాద్ మండల టిఆర్ఎస్ నాయకులు సోమవారం హైదరాబాదులోని తన నివాసంలో కలుసుకొని పరామర్శించారు. ఇటీవల హరీష్ రావు తండ్రి మరణించడంతో నాయకులు ఆయన నివాసానికి తరలివెళ్లి ఆయన తండ్రి చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం హరీష్ రావును పరామర్శించారు. పరామర్శించిన వారిలో నాయకులు పురం రవికుమార్ ముదిరాజ్, పూల అర్జున్, రేణు కుమార్, లక్ష్మణ్ సింగ్, మురళి, సాయి తదితరులు ఉన్నారు.



**శివంపేట్ నవంబర్ 3 (సిరి న్యూస్)** తెలంగాణ మాజీ మంత్రివర్యులు, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు గారి తండ్రి తన్నీరు సత్యనారయణ రావు ఇటీవల పరమ పదించిన సందర్భంగా మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు గారిని హైదరాబాద్ లోని వారి నివాసంలో కలిసి పరామర్శించడం జరిగింది ఈ కార్యక్రమంలో నర్సాపూర్ స్థానిక శాసన సభ్యురాలు వాకిటి సునీతా లక్ష్మారెడ్డి , శివ్వంపేట పి ఏ సి ఎస్ డైరెక్టర్ గూడూరు యాదాగౌడ్ , మండల మాజీ కోఆప్షన్ సభ్యులు లాయక్ భాయ్ , బి ఆర్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి సిలువేరి వీరేశం , మాజీ వైస్ ఎం పి పి సిలువేరి ఆంజనేయులు , సీనియర్ నాయకులు పానగారి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.